

# తీయని క్షణాలు

శీలంశెట్టి రమాదేవి

**గుండె వేగంగా కొట్టుకుంటోంది.**

భయంతో చెమటలు పట్టేస్తున్నాయ్.

సంగీత వేపు చూశాడు రత్నారావ్. ఆమె పరిస్థితీ అలాగే ఉంది.

బెదిరిపోయే కళ్ళతో దిక్కులు చూస్తోంది.

"త్వరగా ఆటో దొరుకుతుందేమో చూడు. ఇలా రోడ్డు మీద నిలబడితే మనవెవరయినా చూస్తారు...." అంది ఖంగారు అణుచుకుంటూ.

"అవును" అంటూ పక్కనుంచే తూనీగల్లా దూసుకుపోతున్న ఆటో రిక్షాల వేపు ఆత్రుతగా చూస్తున్నాడతను. ఒక్కటి కూడా ఖాళీది కనిపించటం లేదు.

"అయ్యో! ఇదేదో కొంప మీదకే వచ్చేట్టుంది...." భయంగా అంది సంగీత.

"ఆటో-" ఖాళీగా వస్తున్న ఆటో కనబడే సరికి గట్టిగా అరచాడు రత్నారావ్.

ఆటో ఆగింది.

ఇద్దరూ త్వరత్వరగా వెళ్ళి ఆటోలో కూర్చున్నారు.

"ఎక్కడికి?" అడిగాడు ఆటో డ్రైవర్

"హోటల్‌కి..."

"ఏ హోటల్‌కి?"

"ఏదోకటి- మంచి హోటల్...."

"అది సరే భాయ్— మంచి హోటలేగానీ- లాడ్జింగా, బోర్డింగా?"

"లా....లా....లాడ్జింగే?"

సంగీత వెనక్కి వాలి కూర్చుంది.

ఓ ఖరీదయిన హోటల్ ఆవరణలో ఆగింది ఆటో.

ఇద్దరూ ఆటో దిగి రిసెప్షనిస్ట్ దగ్గరకెళ్ళారు.

"రూమ్ కావాలి! డబుల్ రూమ్!" గొంతులో వణుకు కనబడకుండా అడిగాడు.

"ఉంది...." అంటూ రిజిష్టర్ అతని ముందుకి నెట్టాడు.

"ఏమిటిది?" ఖంగారుగా అడిగాడు రత్నారావ్.

"మీ వివరాలు వ్రాయండి!" చిరాగ్గా అన్నాడతను.

రత్నారావ్‌కి చెమటలు పట్టేస్తున్నాయ్.

పేరు- ఏమని రాయాలి? తనదేనా? తన పేరు రాస్తే ఏం కొంప మునుగుతుందో- రామారావ్, లక్ష్మణరావ్-

ఏ లక్ష్మణరావ్?

ఏ. లక్ష్మణరావ్- పి. లక్ష్మణరావ్-

మరి అడ్రసేం రాయాలి?

ఊహు- అబద్ధాలు రాస్తే కుదరదు- తనసలు ఏమీ రాయలేడు.

అన్నీ నిజాలే రాసేశాడతను.

ఎవరెవరు రూమ్ తీసుకుంటున్నారు?

రిసిప్షనిస్టు కళ్ళల్లో అనుమానం కనబడుతోంది.

మిస్టర్ అండ్ మిసెస్ రత్నారావ్-

"హండ్రెడ్ రూపీస్ ఎడ్వాన్స్"

వణుకుతున్న చేతుల్తో వంద రూపాయల నోటు తీసి అతనికిచ్చాడు.

"బాయ్! త్రీ ఫార్టీ సెవెన్‌కి తీసుకెళ్ళు-"

"యస్సార్"

లిఫ్ట్‌లో పైకి చేరుకున్నారు. రూమ్ లోపల సూట్‌కేస్ ఉంచి బాయ్ వెళ్ళిపోయాడు.

గది అందంగా ఉంది. రెండు మంచాలూ, పెద్ద అద్దంతో డ్రస్సింగ్ టేబులూ— వుడెన్ అల్మారా, కుర్చీలూ, టీపాయ్.

గది తలుపులు నెమ్మదిగా మూసివేసి బోల్ట్ చేసి 'హమ్మయ్య' అంటూ మంచం మీద కూర్చున్నాడతను.

సంగీత కూడా ధైర్యం తెచ్చుకొని అతని పక్కనే మంచం మీద కూర్చుంది.

"టైమెంతయింది?" అడిగిందామె

"పన్నెండు-"

"అంటే అయిదు గంటలు టైముందన్న మాట!" సంతృప్తిగా అందామె.

"అవును!" ఉత్సాహంగా అన్నాడు రత్నారావ్.



అతను మంచం మీద నుంచి లేచి కుర్చీ ఆమె దగ్గరగా జరుపుకుని కూర్చున్నాడు.

"ఇప్పుడు చెప్పు! ఈ రెండేళ్లూ ఎలా ఉన్నావ్, ఏం చేస్తున్నావ్?" అడిగాడతను.

"అప్పుడే నేను మనూరు వదిలి రెండేళ్ళయిపోయిందంటే ఎంతో ఆశ్చర్యంగా ఉంది!

"నిజం చెప్తున్నాను! ఈ రెండేళ్ళల్లో ఒక్కసారి కూడా చైనీస్ చెక్కర్ గానీ, కారమ్స్ గానీ, బాడ్మింటన్ గానీ ఒక్కసారి కూడా ఆడలేదు. ఆడేందుకెవరున్నారని ...."

అశాంతిగా అందామె.

రత్నారావ్ మొఖమంతా జాలి కనబడుతోందామె మీద.

"అబ్బ!" అన్నాడు సానుభూతిగా.

"సరే- ఆ గొడవలలా ఉండనీ గానీ, సునీత, శశి, రాజు, ప్రేమ్‌చంద్- అందరూ ఎలా వున్నారు?"

"సునీత సంగతేమో తెలీదు. ప్రాజెక్ట్ సైట్ నుంచీ మీరు వెళ్ళిన అయిదారు నెలలకు వాళ్ళూ వైజాగ్ బదిలీ అయి వెళ్ళిపోయారు. ఆతరువాత ఏమైపోయారో తెలీదు. రాజూ, నేనూ, శశీ మిగిలామక్కడ. కొత్తగా ఇంకొకరిద్దరు వచ్చారుగానీ అందరూ ముసురు మొఖాలు. పలుకరించినా మూతి బిగించుకునేవారు, ప్రేమ్‌చంద్ సంగతి నీకు తెలిందేముందీ? ఎప్పుడూ చదువేనాయె! ఇంకో ధ్యాస లేదు. వెన్నెల్లో 'బోట్ షికార్'కి అసలు రావటం మానేశాడు. ఏమిటంటే చదువుకోవాలంటాడు"

"యూస్‌లెస్ ఫెలో" కోపంగా అంది సంగీత.

"ఎప్పుడూ మేము ముగ్గురమే కలసి కొండ మీద కెళ్ళి కబుర్లు చెప్పుకుంటుంటాము. సుధీర్ ఎక్కువగా మనూళ్ళో ఉండడం లేదు కదా- అంచేత ఎప్పుడోగాని కనబడడు"

"ఎక్కడికెళ్ళాడు సుధీర్?"

"గుంటూర్లో వాళ్ళ తాతగారింటి దగ్గర ఉంటున్నాడు"

"మరి రోజూ సాయంత్రం బాడ్మింటన్ ఆడుతున్నారా?"

"ఉహూ! నలుగురం ఉంటేనే ఆడుతున్నాం! లేకపోతే లేదు"

"శకుంతలగారిని పిల్చుకొస్తున్నారా?"

"తప్పదుగా మరి- ఫోర్త్ ప్లేయర్ ఎవరున్నారింకా?"

"నేనున్నప్పుడు ఆమె ఎంతఅడిగినాఆడనిచ్చేవాళ్ళం కాదు. కదూ?"

"హోప్‌లెస్ ప్లేయర్ కదా మరి- ఎలా ఆడనిస్తాం? ఇప్పుడంటే గతి లేక..."

"మొన్న సంక్రాంతికి భోగి మంటలు వేసుకున్నాం అందరం-" హఠాత్తుగా గుర్తుతెచ్చుకుంటూ అన్నాడు రత్నారావ్ "అందరం నిన్నే గుర్తు చేసుకున్నాం!"

సంగీత చలించి పోయింది.

తమ ఇంటి ముందే పెద్ద భోగిమంట వేసేవాళ్ళు అప్పుడు. చాలామంది ఆ భోగిమంట కోసం అక్కడికే వచ్చేవాళ్ళు.

"కారమ్స్ సంగతేమిటి? మనపక్క ఊరి వాళ్ళు మళ్ళీ టోర్నమెంట్స్ కండక్ట్ చేశారా?"

"ఓ! రెండుసార్లు -"

"మరి మన తరపున ఎవరు వెళ్ళారు?"

"నేనూ! రాజా!"

"సూపర్బ్! గెలిచారా?"

"ఊహూ! రన్నర్స్ అప్!"

"అదేమిట? మనకంటె బాగా ఆడేవాళ్ళెవరున్నారు?"

"ఆ మధ్య హైద్రాబాద్ నుంచి ఒకతను ఆ ఊరికి బదిలీఅయి వచ్చాడు. అతను అద్భుతంగా ఆడుతున్నాడు-"

"ఏడ్చాడు! నేనుండాల్సింది-తుక్కురేగ్గొట్టే దాన్ని—"

రత్నారావ్ నవ్వాడు.

"అంత తేలికేం కాదులే-".




## 60 రోజుల ఉచిత వాడకం
## పండుగ ప్రత్యేకం—టేప్ రికార్డర్ ఉచితం

జెట్ నేషనల్ ఆల్‌వరల్డు టు-ఇన్-వన్ మోడల్-85 ట్రాన్సిష్టర్‌తో కలిపి పోస్టేజి, ప్యాకింగ్, సేల్సుటాక్సు మరియు ఒక కాసెట్ ఉచితంగా కలిపి సెట్ రు. 140/- కే లభిస్తుంది. మీకు తృప్తి నివ్వని ఎడల తిప్పి పంపేయవచ్చు ఇంగ్లీషులో మాత్రమే క్రింది అడ్రసుకు పంపండి. అడ్వాన్సు అక్కరలేదు.



**B. S. ENTERPRISES ( 16 )**
**P. B. No. 9455 Delhi-110051**

## 60 రోజుల ఉచిత వాడకం
## పండుగ ప్రత్యేకం—టేప్ రికార్డర్ ఉచితం

జెట్ నేషనల్ ఆల్‌వరల్డు టు-ఇన్-వన్ మోడల్-85 ట్రాన్సిష్టర్‌తో కలిపి పోస్టేజి, ప్యాకింగ్, సేల్సుటాక్సు మరియు ఒక కాసెట్ ఉచితంగా కలిపి సెట్ రు. 140/- కే లభిస్తుంది. మీకు తృప్తి నివ్వని ఎడల తిప్పి పంపేయవచ్చు ఇంగ్లీషులో మాత్రమే క్రింది అడ్రసుకు పంపండి. అడ్వాన్సు అక్కరలేదు.



DEEPAK ENTERPRISES (14)
86, Govindnagar, AMBALA CANTT.

మాటల్లో నిమిషాలూ, గంటలూ గడచిపో తున్నయ్.
"మీ తమ్ముడూ, చెల్లాయ్-ఎలా ఉన్నారు?" అడిగిందామె.
"వాడయితే నిన్ను తలచుకోని క్షణం లేద నుకో! ఇంకా సంగీతక్క ఎక్కడుంది, ఎప్పుడొస్తుంది అని అడుగుతూనే ఉం టాడు-"
తన వాచీ టైమ్ చూచుకుంది సంగీత.
"ఇంకో గంట టైముంది! అంతే -" అంది నిరుత్సాహంగా.
"నువెళ్ళిపోయాక అక్కడ మా అందరికీ ఉత్సాహం చచ్చిపోయింది సంగీతా! నిజంగా ఆ వాతావరణమే మారిపోయింది" - అన్నాడతను బాధగా.
సంగీతకు కళ్ళ వెంబడి నీళ్ళు తిరిగినయ్. ఎంత అద్భుతమైన జీవితం అది! జీవితానికి బలవంతంగా ఫుల్‌స్టాప్ పెట్టి తనకు పెళ్ళి చేసేశారు తల్లిదండ్రులు! ఇక్కడ కారూ, మేడా, బట్టలూ, ఖరీదయిన వస్తువులు సమస్తం తనచుట్టూ ఉన్నాయ్! కానీ వీటన్నిటి కన్నా వేయిరెట్లు గొప్పదయిన ఆ నాటి ఆనందం, ఆ సరదా, ఆ థ్రిల్స్ - అవన్నీ దూరమయాయ్.
"మళ్ళీ ఎన్నాళ్ళకు మనవాళ్ళను కలుసుకుంటావో - కదూ?" దిగులుగా అడిగాడతను.
ఇకముందు ఏ మాత్రం సాధ్యంకాదనుకుంటాను రత్నా! ఇప్పుడయినా అనుకోకుండా నిన్న నువ్వు ఇంటర్వ్యూకి రావటం మనం మార్కెట్‌లో ఎదురవటం - ఇవాళ మా ఇంట్లో ఎవరూ లేకపోవటంవల్ల నేను బయటకు వచ్చే అవకాశం లభించటంవల్ల ఇంతసేపు కూర్చుని మాట్లాడుకోగలిగాము. లేపోతే -"
"అవును..."
మళ్ళీ కొద్దిసేపు నిశ్శబ్దం.
"కానీ మళ్ళీ ఇలాగే- ఎన్నో కాకతాళీయాలు జరుగుతే - ఈసారి నన్ను మనవాళ్ళల్లో ఇంకెవరయినా కలుసుకుంటారేమో! - మావారి సంగతి నీకు చెప్పలేదు కదూ! నేను ఇంకే మగాడితోనూ మాట్లాడటం ఇష్టం ఉండదాయనకు! అందుకే మనం ప్రాణస్నేహితులమయినా ఇలా-రహస్యంగా -- ప్రేమికుల్లా - ఈ హోటల్లో దాక్కుని మాట్లాడుకోవాల్సి వచ్చింది-"మన వాళ్ళ గురించీ, మన ఊరి గురించీ అన్నీ తెలుసుకోవాలనే కోరిక పట్టలేకే సాహసం చేశాను-" ఆవేదనతో మాట్లాడిందామె.
"ఇంక వెళ్ళిపోదామా? ఆలస్యమయిపోతుంది-"
"ఊ!" సంగీత లేచి బాత్‌రూమ్‌కెళ్ళి మొఖం కడుక్కుని బట్టలు సరిజేసుకుని అద్దం ముందు నిలబడి పైపైనే తల దువ్వుకుంది. రత్నారావ్‌కూడా రడీ అయాడు.
మరి కాసేపటి తర్వాత ఇద్దరూ గది ఖాళీచేసి బయటికొచ్చారు.
ఆటోరిక్షా ఎక్కి కూర్చుంది సంగీత.
"ఓ.కే-రత్నా-వెళ్తాను-"
"ఊ!" అన్నాడతను.
"చాలా థాంక్స్ రత్నా! నాకోసం చాలా శ్రమ తీసుకున్నావ్-"
"భలేదానివేలే- శ్రమేమిటి?" చిరునవ్వుతో అన్నాడతను.
ఆటో కదిలింది.
సంగీత కన్నీటినుంచీ రాలుతున్న నీటి చుక్కల్ని గమనించి బరువెక్కిన గుండెలతో బస్‌స్టాండ్‌కి బయల్దేరాడు రత్నారావ్.

Edited & Published by V. Leelavathy Raghavaiah
at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed
by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1,
Chikkadapalli, Hyderabad-20.



లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ

రోజంతా పని చేసిచేసి అలసిపోయినప్పుడు, బాగా ఆటలాడినప్పుడు లైఫ్‌బాయ్‌తో స్నానాన్ని మించినది లేదు. మీ అలసట పోగొట్టి మీకు మళ్లీ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉన్న అనుభూతినిస్తుంది లైఫ్‌బాయ్.




లైఫ్‌బాయ్ మురికిలోని క్రిములను వదలగొడుతుంది

LINTAS L 88 1810 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి